క్లుప్తంగా

ముత్యాలమ్మతల్లికి వెండి చీర తయారీకి విరాళం



ముత్యాలమ్మతల్లి ఆలయ ఈవోకి విరాళం అందజేస్తున్న భక్తులు

ఉంగుటూరు: ముత్యాలమ్మ తల్లికి వెండి చీర తయారీకి ఉప్పాకపాడుకు చెందిన కామిశెట్టి రవికుమార్, లీలాపార్వతి దంపతులు రూ.10,116, కొఠారు లక్ష్మీ రూ.10,000, ఆలూరి సుమలత రూ.5,116 సోమవారం అందజేశారు. 40 కేజీలతో వెండి చీర చేయించేందుకు కమిటీ నిర్వాహకులు నిర్ణయించి మంత్రి కొట్టు సత్యనారాయణ చేతులు మీదుగా వెండి సేకరణ ప్రారంభించిన విషయం తెల్సిందే. విరాళం అందజేసిన భక్తులను ఆలయ ఈవో పి. హరేరామప్రసాదు, ఆలయ చైర్మన్ మాకా బాలాజీ అభినందించారు.

డిగ్రీ కాలేజీకి వాటర్ కూలర్ బహూకరణ



గణపవరం ప్రభుత్వ డిగ్రీ కాలేజీకి దాత అందించిన వాటర్ కూలర్

గణపవరం: విద్యాసంస్థల అభివృద్ధికి, కనీస అవసరాల ఏర్పాటుకు దాతలు తమవంతు సహకారం అందించాలని గణపవరం ప్రభుత్వ డిగ్రీ కాలేజి ప్రిన్సిపల్ పాకలపాటి నిర్మల కుమారి అన్నారు. సోమవారం కళాశాల విద్యార్థుల సౌకర్యార్థం శ్రీ పుచ్చకాయల రాజేశ్వరమ్మ, శేషమ్మ ట్రస్ట్ తరపున రూ.40 వేల విలువగల వాటర్‌కూలర్‌ను ట్రస్టు చైర్మన్ పుచ్చకాయల బ్రహ్మాజీరావు సోమవారం అందజేశారు. వాటర్ కూలర్‌ను ప్రిన్సిపల్ ప్రారంభించారు. వైస్ ప్రిన్సిపల్ పి.మధురాజు, తెలుగు విభాగాధిపతి జి.వెంకటరమణ, ఐక్యు కోఆర్డినేటర్ టి.అక్కిరాజు సిబ్బంది పాల్గొన్నారు.

ఫ్యామిలీ ఫిజీషియన్ ద్వారా పేదలకు వైద్య సేవలు



చిలకంపాడులో వైద్యపరీక్షలు నిర్వహిస్తున్న డాక్టర్ ప్రియాంక

గణపవరం: ప్రభుత్వం పేదల వైద్యానికి అత్యధిక ప్రాధాన్యత ఇస్తోందని, దీనిలో భాగంగా ప్రవేశపెట్టిన ఫ్యామిలీ ఫిజీషియన్ సేవలు అందరూ వినియోగించుకోవాలని పిప్పర పీహెచ్‌సీ వైద్యాధికారిణి కె.ప్రియాంక అన్నారు. సోమవారం గణపవరం మండలం చిలకంపాడు గ్రామ సచివాలయం వద్ద ఫ్యామిలీ ఫిజీషియన్ కార్యక్రమం నిర్వహించారు. ముగ్గురు మహిళలు, కిశోర బాలికలను పరీక్షించి మందులు అందించారు. మంచానికి పరిమితమైన రోగులకు వారి ఇంటివద్దకు వెళ్లి వైద్యపరీక్షలు నిర్వహించి మందులు అందచేశారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య సహాయకుడు నామాలరాజు, డేటా ఆపరేటర్ వసంత, వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

జెడ్పీ చైర్‌పర్సన్‌ను సత్కరించిన వైద్యసిబ్బంది



జెడ్పీచైర్‌పర్సన్ పద్మశ్రీని సత్కరించిన వట్లూరు పీహెచ్‌సీ సిబ్బంది

పెదపాడు: మండలంలోని వట్లూరు పీహెచ్‌సీ సిబ్బంది జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఘంటా పద్మశ్రీ ప్రసాదరావు దంపతులను ఘనంగా సత్కరించారు. వైద్యులు బీ రవితేజ, డాక్టరు కే భారతి పుష్పగుచ్ఛాలు, శాలువాతో ఘనంగా సత్కరించి అభినందనలు తెలిపారు. జిల్లా బీసీ సెల్ అధ్యక్షుడు ఘంటా ప్రసాదరావు, హెల్త్ సూపర్‌వైజర్ వీవీఎస్‌టీ కృష్ణా రావు, జీ రవికుమార్, హెల్త్ అసిస్టెంట్స్ ఏఎన్ఎం ఎమ్ఎల్‌హెచ్‌పీసీ, సీహెచ్‌ఓలు పాల్గొన్నారు.

23న విద్యుత్ సమస్యల పరిష్కార వేదిక

గణపవరం: ఈనెల 23న గణపవరం ఏడీఈ కార్యాలయం వద్ద గణపవరం, నిడమర్రు అత్తిలి మండలాల విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కార వేదిక నిర్వహిస్తున్నట్లు తాడేపల్లిగూడెం ఈఈ ఎస్‌వెంకటేశ్వరరావు తెలిపారు. విద్యుత్ వినియోగదారుల పోరం చైర్మన్, విశ్రాంత న్యాయమూర్తి బి.సత్యనారాయణ అధ్యక్షతన కోర్టు సమావేశం జరుగుతుందన్నారు. సభ్యులు ఎస్ సురేష్ బాబు, ఎస్. హరిబాబు, ఆర్.సురేంద్రకుమార్ సమావేశంలో పాల్గొంటారని తెలిపారు. విద్యుత్ వినియోగదారులు ఆరోజున ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకూ తమ విద్యుత్ సమస్యలు తెలిపి, పరిష్కారం పొంద వచ్చునని సూచించారు.

ప్రతి పేద విద్యార్థీ ఉన్నత విద్య అభ్యసించాలన్నదే లక్ష్యం

- ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు
- ప్రతిభావంతులకు జగనన్న ఆణిముత్యాలు పురస్కారం



ప్రశంసాపత్రాలు, నగదు ప్రోత్సాహకాలు అందుకున్న విద్యార్థులతో ఎమ్మెల్యే వాసుబాబు తదితరులు



దెందులూరులో విద్యార్థినులను సత్కరించిన జెడ్పీటీసీ లీలానవకాంతం, ఎంపీపీ సుమలత

ఉంగుటూరు: ప్రతి పేద విద్యార్థి ఉన్నత విద్య అభ్యసించాలన్నదే వైఎస్సార్ సీపీ ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు అన్నారు. ఉంగుటూరు మండలం కైకరం జిల్లా పరిషత్ హైస్కూ ల్లో సోమవారం జగనన్న ఆణిముత్యాలు కార్యక్రమం నియోజకవర్గ స్థాయిలో నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ఎమ్మెల్యే వాసుబాబు మాట్లాడుతూ విద్యతోనే పేదల జీవితాల్లో వెలుగు నిండుతాయని నమ్మిన సీఎం జగన్ విద్యకు అత్యధిక ప్రాధాన్యతనిస్తున్నారని అన్నారు. రూ.కోట్లు వెచ్చించి నాడు–నేడుతో పాఠశాలల రూపురేఖలు మార్చిన ఘనత సీఎం జగన్‌కు దక్కుతుందన్నారు. విద్యార్థులందరికీ విద్యాకానుక అందిస్తున్నామన్నారు. అధిక మార్కులు సాధించిన విద్యార్థులను ఆణిముత్యాలు పేరుతో ప్రభుత్వం సత్కరించి, నగదు ప్రోత్సాహకం అందజేస్తోందన్నారు. ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను అందిపుచ్చుకుని విద్యార్థులు ఉన్నత శిఖరాలకు ఎదగాలని వాసుబాబు కోరారు. ఈ సభకు ఎంఈవో లక్ష్మీనారాయణ అధ్యక్షత వహించారు. ఈ సమావేశంలోఆగ్రో రాష్ట్ర డైరెక్టరు పుప్పాల రత్నకుమారి, జెడ్పీటీసీలు కొరిపల్లి జయలక్ష్మి, తుమ్మగడ్డ బవాని, దేవరపు సోమలక్ష్మి, కోడే కాశీ, ఎంపీపీలు గంటా శ్రీలక్ష్మి, కనమాల ఆదాం, దండు వెంకటరరామరాజు, ధనికొండ ఆదిలక్ష్మి, వైఎస్సార్ సీపీ మండల పార్టీ అధ్యక్షుడు మరడ మంగరావు, పంచాయతీరాజ్ జిల్లా అధ్యక్షుడు పుప్పాల గోపి, నాయకుడు భాస్కరావు, తహసీల్దారు వెంకట రమణ, ఇన్‌చార్జి ఎంపీడీవో ఆంజనేయులు పాల్గొన్నారు.

ఉంగుటూరు నియోజకవర్గస్థాయిలో ఆణిముత్యాలు అవార్డులు అందుకున్న విద్యార్థులు : కె. హేమలత, వి.సువర్ణరాణి, కొరపాటి కార్తీక్, పున్నాని సుధారాణికి పతకాలు, సర్టిఫికెట్లు నగదు బహుమతి అందించారు. వి.యక్షిత యామిని, ఎస్ సంహిత, కె రీతిక, యామిని సాయి, పి. సాల్మన్‌రాజు, బి.ప్రసన్న నగదు, సర్టిఫికెట్లు అందుకున్నారు. ఎమ్మెల్యే వాసుబాబు చేతులుమీదుగా వీరందరిని సత్కరించారు.

బాలికల పాఠశాలలో పండుగ వాతావరణం

దెందులూరు: విద్యాభివృద్ధి కోసం సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రూ.కోట్లు వెచ్చిస్తూ తొలి ప్రాధాన్యత నిస్తున్నారని దెందులూరు జెడ్పీటీసీ నిట్టా లీలా నవకాంతం, ఎంపీపీ బొమ్మనబోయిన సుమలత అన్నారు. సోమవారం దెందులూరు బాలికల ఉన్నత పాఠశాలలో హెచ్‌ఎం పాకలపాటి శ్రీదేవి అధ్యక్షతన జగనన్న ఆణిముత్యాలైన అరుణశ్రీ, టి.హరిప్రియ, పి. నాగరోషితకు ప్రభుత్వం అందించిన పతకాలు, నగదు బహుమతులు, ప్రశంసాపత్రాలు అందించి సత్కరించారు. వైఎస్సార్ సీపీ మండల నాయకులు నిట్టా గంగరాజు, రిటైర్డ్ టీచర్ కొడాలి రామకృష్ణ, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు ఉన్నారు.

జగనన్న ఆణిముత్యాలకు సత్కారం

విద్యాభివృద్ధికి సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి చేస్తున్న కృషి, విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని విజయవాడ కనకదుర్గమ్మ ఆలయ ట్రస్టు బోర్డు డైరెక్టర్ తొత్తడి వేదకుమారి అన్నారు. సోమవారం దెందులూరు గారపాటి హైమావతి దేవి ఉన్నత పాఠశాలలో హెచ్‌ఎం పసుపులేటి రామశర్మ అధ్యక్షతన నిర్వహించిన జగనన్న ఆణిముత్యాలైన కట్టా యశ్వసినికి రూ.3 వేలు, ముదరబోయిన నాగమమతకు రూ. 2 వేలు, కాకుర్ల మనోహరికి రూ. వెయ్యి, సర్టిఫికెట్లు అందజేసి సత్కరించారు. జెడ్పీటీసీ నిట్టా లీలా నవకాంతం, సచివాలయాల మండల కన్వీనర్ కట్టా ఏసుబాబు, వైఎస్సార్ సీపీ విద్యార్థి మండల అధ్యక్షుడు వన్నెకూటి సుందరం, ఎంపీటీసీ పెనుబోయిన శేషారత్నం, పేరెంట్స్ కమిటీ చైర్మన్ జీ. సునీల్, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయుల వితరణ: దెందులూరులోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జగనన్న ఆణిముత్యాలైన ప్రథమ, ద్వితీయ, తృతీయ విభాగాల్లో నిలిచిన విద్యార్థులకు సీనియర్ ఉపాధ్యాయులు గొట్టాపు మల్లికార్జునరావు, ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు 8 మంది నగదు బహుమతిని అందజేసి అభినందించారు.

అందరూ ఉన్నతంగా ఎదగాలి

భీమడోలు: అందరూ చదువుకోవాలి, అందరూ ఎదగాలన్న సంకల్పంతో ప్రభుత్వం విద్యాభివృద్ధికి జగనన్న అణిముత్యాలు పథకాన్ని అమలుచేస్తుందని పలువురు వక్తలు అన్నారు. గుండుగొలను జెడ్పీ ఉన్నత పాఠశాలలో సోమవారం ఉన్నత పాఠశాలలో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలను పొందిన విద్యార్థినీ విద్యార్థులకు జగనన్న అణిముత్యాలు కార్యక్రమంలో వారికి పతకాలు, ప్రశంసా పత్రాలు అందించి ఘనంగా సత్కరించారు. ఉత్తమ ప్రతిభను చూపిన ఏలూరు యామిని సాయి, మంగిన తన్మయి, వేంద్రపు ఆకాష్‌సాయిని సన్మానించారు. జిల్లా వక్ఫ్‌బోర్డు సభ్యుడు ఎండీ జహీర్, సచివాలయాల కన్వీనర్ గొటికల మురళీ, పేరెంట్స్ కమిటీ చైర్మన్ సూరబత్తుల మాధవ్, గ్రామ పార్టీ కార్యదర్శి నల్ల శ్రీనివాసరావు, పెద్దలు మొగలపు పాండు, హెచ్‌ఎం , టీచర్లు పాల్గొన్నారు.



దెందులూరు గారపాటి హైమావతిదేవి ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు సత్కారం



గుండుగొలనులో విద్యార్థులను సత్కరిస్తున్న ప్రజాప్రతినిధులు, ఉపాధ్యాయులు



కైకరంలో నిర్వహించిన కార్యక్రమానికి హాజరైన విద్యార్థులు

ఎంఈవోలు బాధ్యతల స్వీకరణ



గణపవరం ఎంఈవో-2 బాలయ్యను సత్కరిస్తున్న ఉపాధ్యాయులు



ఉంగుటూరు ఎంఈవో-2గా బాధ్యతలు స్వీకరిస్తున్న కె. శ్రీనివాసరావు

గణపవరం: గణపవరం మండల ఎంఈవో–2గా గొర్రెల బాలయ్య సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఈయన ప్రస్తుతం గణపవరం మండలం పిప్పర జెడ్పీ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయునిగా పని చేస్తున్నారు. ఆదివారం ఏలూరులో నిర్వహించిన ఎంఈవో-2 పోస్టుల కౌన్సెలింగ్‌లో బాలయ్యకు గణపవరం మండలం కేటాయిస్తూ డీఈవో ఎస్.రవిసాగర్ ఉత్తర్వులు ఇచ్చారు. ఇంతకు ముందు గణపవరం ఎంఈవోగా పనిచేసిన పుచ్చల శేషు గణపవరం–1 ఎంఈవోగా కొనసాగుతారు. మండలంలో విద్యాభివృద్ధికి, ప్రభుత్వం పథకాలు, కార్యక్రమాల అమలుకు కృషి చేస్తానని బాలయ్య తెలిపారు. నూతన ఎంఈవో బాలయ్య ను మండలంలోని పలువురు ఉపాధ్యాయులు, ఉపాధ్యాయ సంఘాల నాయకులు అభినందించారు.

ఉంగుటూరు ఎంఈవో– 2గా శ్రీనివాసరావు

ఉంగుటూరు: ఉంగుటూరు ఎంఈవో–2గా కె. శ్రీనివాసరావు సోమవారం కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. జీలకర్రకగూడెం ప్రధానోపాధ్యాయులుగా పనిచేసిన శ్రీనివాసరావుకు ప్రభుత్వం చేపట్టిన నియామకంలో పదోన్నతి లభించింది. మండల విద్యాశాఖాధికారి లక్ష్మీనారాయణ, యూటీఎఫ్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు పునుముల రాంబాబు, డాకి జోగినాయుడు తదితరులు ఎంఈవో కార్యాలయంలో శ్రీనివాసరావుకు శుభాకాంక్షలు తెలిపారు. యూటీఎఫ్ నాయకులు అల్లు శ్రీను, శ్రీధర్, మందపాటి శ్రీను, ప్సాదరాజు శివయ్య, ఉపాధ్యాయులు పెద్దిరాజు, రాజేంద్రప్రసాదు తదితరులు పాల్గొన్నారు.

ఏలూరు ఎంఈఓ–2గా రంగయ్య

దెందులూరు: మండలంలోని పోతునూరు ఉన్నత పాఠశాల హెచ్‌ఎంగా పనిచేస్తున్న రంగయ్య ఏలూరు రూరల్ మండలం ఎంఈఓ–2గా నియమితులై సోమవారం విధుల్లో చేరారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ బోదుల స్వరూప్, ఫిజికల్ డైరెక్టర్ ఎం.కృష్ణారావు, పాఠశాల ఉపాధ్యాయులు ఆయనను అభినందించారు.



నిడమర్రు ఎంఈఓ-2గా బాధ్యతలు తీసుకున్న రాంబాబుని అభినందిస్తున్న ఉపాధ్యాయులు

దెందులూరు బాలికల పాఠశాల హెచ్‌ఎంగా శ్రీదేవి

దెందులూరు బాలికల ఉన్నత పాఠశాల హెచ్‌ఎంగా పాకలపాటి శ్రీదేవి బదిలీపై వచ్చారు. సోమవారం ఆమె విధుల్లో చేరారు. కొయ్యలగూడెం మండలం గవరవరం ఉన్నత పాఠశాల నుంచి బదిలీపై ఆమె దెందులూరు వచ్చారు.

పెదవేగి ఎంఈఓ–2 గా అరుణ్ కుమార్

పెదవేగి : పెదవేగి ఎంఈఓ–2గా వెంపాటి అరుణ్‌కుమార్ సోమవారం మండల విద్యాశాఖ కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయనను పలువురు ఉపాధ్యాయులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

నిడమర్రు ఎంఈఓగా కె. రాంబాబు

నిడమర్రు: నిడమర్రు ఎంఈఓ–2గా అడవికొలను ప్రధానోపాధ్యాయులు కె. రాంబాబు సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఆదివారం ఏలూరులో నిర్వహించిన ఎంఈవో నియామకాల కౌన్సెలింగ్‌లో ఎంఈఓ–2గా రాంబాబును ఆర్‌జేడీ నియమించారు. ఉపాధ్యాయ సంఘాల నేతలు పాల్గొని ఎఈఓ రాంబాబును పుష్పగుచ్ఛాలు, శాలువాలతో సత్కరించి ఘనంగా స్వాగతం పలికారు.

సంక్షేమ రథసారథులు వలంటీర్లు



ప్రదీప్‌ను సత్కరిస్తున్న జెడ్పీటీసీ తుమ్మగుంట భవానీ రంగ, సర్పంచ్ పాము సునీతామాన్‌సింగ్

భీమడోలు: ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల చెంతకే తీసుకెళుతూ సంక్షేమ పాలనకు రథ సారథులుగా నిలుస్తున్న వలంటీర్ల సేవలు ప్రశంసనీయమని భీమడోలు జెడ్పీటీసీ తుమ్మగుంట భవానీ రంగ, మండల సర్పంచుల ఛాంబర్ అధ్యక్షురాలు పాము సునీతామాన్‌సింగ్‌లు అన్నారు. భీమడోలు గ్రామ పంచాయతీ వద్ద సోమవారం వలంటీర్ల వందనం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఏడాది కాలంగా ఉత్తమ సేవలందిస్తున్న సేవ మిత్ర, వజ్ర అవార్డులకు ఎంపికైన వారిని ఘనంగా సత్కరించారు. వారికి ప్రశంసా పత్రాన్ని అందించి దుశ్శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సీహెచ్ పద్మావతి దేవి, మండల ప్రధాన కార్యదర్శి రామకుర్తి నాగేశ్వరరావు, కార్యదర్శి ఎన్.ఠాగూర్, వార్డు సభ్యులు లావేటి పార్వతి, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు పాల్గొన్నారు.

నేడు కొండ్రెడ్డినగర్‌లో గడపగడపకు మన ప్రభుత్వం

భీమడోలు: అంబర్‌పేట పంచాయతీ పరిధిలోని కొండ్రెడ్డినగర్‌లో ఈనెల 20వ తేదీ మంగళవారం సాయంత్రం 4 గంటలకు గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం జరుగుతుందని మండల వైసీపీ కన్వీనర్ రావిపాటి సత్యశ్రీనివాస్, మండల ప్రధాన కార్యదర్శి రామకుర్తి నాగేశ్వరరావు సోమవారం రాత్రి తెలిపారు. ఉంగుటూరు ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు ఆధ్వర్యంలో ఇంటింటికీ వెళ్లి లబ్ధిదారులకు సంక్షేమ పాలన లబ్ధి పత్రాలను అందిస్తారన్నారు. వైసీపీ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, పార్టీ శ్రేణులు విధిగా హాజరై విజయవంతం చేయాలని వారు కోరారు.

నేడు ఎమ్మెల్యే వాసుబాబు కార్యక్రమాలు

గణపవరం: ఉంగుటూరు ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు ఈనెల 20వ తేదీ మంగళవారం ఉదయం 9.30 గంటలకు గణపవరం మండలం పిప్పర ఉన్నత పాఠశాలలో జగనన్న విద్యాకానుక కిట్లు పంపిణీ కార్యక్రమంలో పాల్గొంటారని పార్టీ నాయకులు తెలిపారు. సాయంత్రం 5 గంటలకు భీమడోలు మండలం అంబర్‌పేట సచివాలయం పరిధిలోని కొండ్రెడ్డినగర్‌లో గడపగడపకు మన ప్రభుత్వం 171వ రోజు కార్యక్రమంలో పాల్గొంటారని పేర్కొన్నారు.

సంక్షేమ పథకాలతో ప్రజల జీవితాల్లో వెలుగు

- ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు
- ఎనికేపల్లిలో గడపగడపకు మన ప్రభుత్వం



ఎనికేపల్లిలో పథకాల లబ్ధి పత్రాన్ని లబ్ధిదారుల కటుంబాలకు అందిస్తున్న ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు

నిడమర్రు: ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి బాధ్యతల తీసుకున్న నాటి నుంచి రాష్ట్రంలో అమలవుతున్న సంక్షేమ పథకాలతో పేద ప్రజల జీవితాల్లో వెలుగులు నిండుతున్నాయని ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు అన్నారు. సోమవారం అడవికొలను గ్రామ సచివాలయం పరిధిలోని ఎనికేపల్లిలో గడపగడపకు మన ప్రభుత్వం నిర్వహించారు. నేటితో నియోజకవర్గంలో గడప గడపకు మన ప్రభుత్వం 170వ రోజుకు చేరుకుందని వైసీపీ మండల కన్వీనర్ సంకు సత్యకుమార్ తెలిపారు. ఈ కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే వాసుబాబు మాట్లాడుతూ కులమతాలు, పార్టీలు, వర్గాలకు అతీతంగా పేదరికమే ప్రమాణికంగా తీసుకుని రాష్ట్ర ప్రభుత్వం నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లోనే సంక్షేమ ఫలాలు అందిస్తుందన్నారు. పేద ప్రజల జీవితాల్లో మరిన్ని మార్పులు తీసుకు వచ్చేందుకే అన్ని వర్గాలకు పథకాల్లో సముచిత స్థానం కల్పించారన్నారు. సుమారు 120 గడపల వరకూ వెళ్లి కర పత్రాలు అందించి వారు ప్రభుత్వం తరుపున పొందుతున్న ఆర్థిక సహకారం, సేవలను ఎమ్మెల్యే వాసుబాబు వివరించారు. వచ్చే ఎన్నికల్లో లబ్ధిదారులందరూ ముఖ్యమంత్రిగా మరోసారి ఆశీర్వదించాలని ఈ సందర్భంగా ప్రజలను వాసుబాబు కోరారు. ఈకార్యక్రమంలో జెడ్పీటీసీ కోడె కాశి, మండల కన్వీనర్ సంకు సత్యకుమార్, సర్పంచ్‌ల చాంబర్ అధ్యక్షుడు పుప్పాల మెహర్‌కుమార్, గ్రామపార్టీ అధ్యక్షుడు గంధం సుభాష్, వైసీపీ నేతలు సరిపల్లి త్యాగరాజు, ముత్యాల సాయి కృష్ణ, సరిపల్లి యోసురాజు, సరిపల్లి రవి, గంధం రఘుబాబు, సప్పా శివ, సుంకర రాంబాబు, గంజి ఆనంద్, గంధం సూరిబాబు, సరిపల్లి నాని, పుప్పాల సాయి, కటికల రత్తయ్య, సరిపల్లి ఏసు బాబు, బడారు త్రిమూర్తులు తదితరులున్నారు.

కంటి వైద్య సేవలను వినియోగించుకోండి

దెందులూరు: దెందులూరు కమ్యూనిటీ హెల్త్ సెంటరులో రూ. 14 లక్షలతో ఏర్పాటు చేసిన ముఖ్యమంత్రి కంటి వైద్య విభాగంలో ఉచిత సేవలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని వైఎస్సార్‌సీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి సోమవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. దెందులూరులో రూ. 2.50 కోట్లతో వైద్యశాలను కమ్యూనిటీ హెల్త్ సెంటరుగా అభివృద్ధి చేశామన్నారు. ఉచితంగా ఆధునిక పరికరాలతో కంటి వైద్య సేవలందించేందుకు రూ. 7 లక్షలతో ఆధునిక పరికరం, కంటిలో నరాలు పరీక్ష చేయడానికి రూ. 7 లక్షలతో మరో నూతన పరికరాన్ని రాష్ట్ర ప్రభుత్వం అందించినట్టు తెలిపారు. నియోజకవర్గంలోని అన్ని పీహెచ్‌సీలు, సబ్‌సెంటర్ల సిబ్బంది ఈ సమాచారంపై విస్తృతంగా ప్రచారం చేయాలని ఎమ్మెల్యే కోరారు.

బాలలతో పని చేయించడం నేరం

పెదవేగి : బడి బయట ఉన్న బాలలను గుర్తించి బడికి పంపించేలా చర్యలు తీసుకోవాలని గ్రామ కార్యదర్శి పి విజయరాజేష్ అన్నారు. పెదవేగి మండలం, అమ్మపాలెంలోని ఎంపీయూపీ స్కూల్ వద్ద చైల్డ్ రైట్స్ అడ్వకసీ ఫౌండేషన్ క్రాప్ ఆధ్వర్యంలో బాల కార్మిక వ్యతిరేక మాసోత్సవంలో భాగంగా గ్రామ కార్యదర్శి పి. విజయ రాజేష్ అధ్యక్షతన గోడ పత్రికను ఆవిష్కరించారు. గ్రామంలోని ఎంపీయూపీ స్కూల్ వద్ద చైల్డ్ రైట్స్ అడ్వకసీ ముద్రించిన గోడ పత్రికను గ్రామ కార్యదర్శి ఆవిష్కరించారు. గోడ పత్రికను బడి, అంగన్‌వాడీ సెంటర్, సచివాలయం వద్ద గోడలకు అంటించారు. ఈ కార్యక్రమంలో మహిళా పోలీస్ ఎం. కావ్య, స్కూల్ హెచ్ ఎం టీ.సుజాత, క్రాప్ కో ఆర్డినేటర్ ఎస్ రవి బాబు, అంగన్‌వాడీ టీచర్స్ రంగమ్మ, క్రాప్ సిబ్బంది సౌజన్య టీచర్స్, పంచాయతీ బాలలు పాల్గొన్నారు.

చేబ్రోలు లయన్స్ క్లబ్ ప్రతినిధులకు అవార్డులు

ఉంగుటూరు: చేబ్రోలు లయన్సు క్లబ్‌కు అవార్డులు దక్కాయి. ఏడాది కాలంలో లయన్స్ క్లబ్ చేసిన సేవలతోపాటు రూ.60 లక్షలు వ్యయంతో నారాయణపురంలో ఆడిటోరియంను అభివృద్ధి చేసినందుకు ఈ అవార్డులు లభించాయని క్లబ్ అధ్యక్షుడు శీతాల సత్యనారాయణ సోమవారం వెల్లడించారు. క్లబ్‌కు ఎక్సలన్స్ అవార్డు, జోన్ చైర్మన్ వంకిన ప్రతాప్‌కు జ్యూరీ అవార్డు, స్పెషల్ రికగ్నిషన్ అవార్డు వంకిన బుల్లబ్బాయికి, గోల్డు మెడల్ క్లబ్ అధ్యక్షుడు శీతాల సత్యనారాయణ అందుకున్నారు. పలువురు వీరిని అభినందిస్తున్నారు. ఈ అవార్డులను లయన్స్ ఇంటర్నేషనల్ డైరెక్టరు చిగురుపాటి వరప్రసాదు, జిల్లా గవర్నరు డా.పంకజాక్షన్ చేతులు మీదుగా నిడదవోలులో అందుకున్నట్టు వారు తెలిపారు.

కుష్టురోగులను గుర్తించాలి

పెదపాడు: స్థానిక పీహెచ్‌సీ పరిధిలో కుష్టు రోగులను గుర్తించాలని డాక్టరు చక్రధర్ వైద్యసిబ్బందిని ఆదేశించారు. పెదపాడు మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో పీహెచ్‌సీ పరిధిలోని ఆశా వర్కర్లు, ఏఎన్ఎంలు ఎంఎల్‌హెచ్‌పీ (సీహెచ్‌ఓ)లతో సమావేశమయ్యారు. ప్రతి ఇంటికీ వెళ్లి కుష్టు రోగులను గుర్తించి సమాచారాన్ని అందించాలన్నారు. డాక్టరు అనంతపాల్ హెల్త్‌సూపర్‌వైజర్లు పార్వతీశం, రవీంద్ర, హెల్త్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

జగనన్న విద్యాకానుక పంపిణీ

ఉంగుటూరు: జగనన్న విద్యా కానుకను విద్యార్థులకు గోపినాథపట్నంలో సర్పంచి పుత్సకాయల విష్ణుమూర్తి సోమవారం పంపిణీ చేశారు. ఆపాఠశాల ఉపాధ్యాయులు, సెక్రటరీ తదితరులు పాల్గొన్నారు.

విద్యుదాఘాతంతో వ్యక్తి మృతి

దెందులూరు: పొలంలో విద్యుదాఘాతానికి గురై ఓ వ్యక్తి మృతి చెందాడు. ఈ ఘటనకు సంబంధించి దెందులూరు ఎస్సై ఐ.వీర్రాజు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. సోమవరప్పాడు గ్రామానికి చెందిన నెక్కంటి అచ్యుతరామయ్య పొలంలో బోరు రిపేరు నిమిత్తం పెదవేగి మండలం వంగూరుకి చెందిన వర్రే నాగరాజు (36)ను తీసుకువచ్చారు. ఆదివారం సాయంత్రం ప్రమాదవశాత్తు నాగరాజు విద్యుదాఘాతానికి గురవడంతో హుటాహుటిన అతడ్ని ఏలూరు ఆశ్రం ఆసుపత్రికి అనంతరం మెరుగైన చికిత్స నిమిత్తం విజయవాడ ఆసుపత్రికి తీసుకువెళ్లారు. ఆదివారం రాత్రి చికిత్స పొందుతూ నాగరాజు మృతి చెందాడని ఎస్సై వివరించారు. నాగరాజుకు భార్య, ఏడాదిన్నర కుమార్తె ఉంది.

జూలై 1 నుంచి జగనన్న సురక్ష

పెదవేగి : జగనన్న సురక్ష కార్యక్రమంలో భాగంగా జూలై 1 నుంచి నిర్వహించనున్న గ్రామ సభలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని పెదవేగి ఎంపీడీవో జీ ఆర్ మనోజ్ సూచించారు. మండల తహసీల్దార్ కార్యాలయంలో సోమవారం స్పందన కార్యక్రమంలో వివిధ గ్రామాల నుంచి వచ్చిన ప్రజలు వారి సమస్యలను వినతుల రూపంలో అధికారులకు అందించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో నాగరాజు, ఏపీఎం శరత్, హౌసింగ్ ఏఈ నాగరాజు పాల్గొన్నారు.